ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ ఏప్రెల్ 13-వ తేదీ, ఆదివారము

అంతర్జాతీయ పోటీ ప్రథమ బహుమతి కథలు - 2

చిన్ననాటి కలలు

జోహన్ బోర్జన్ (నార్వే)

రచయిత:

జోహన్‌బోర్జన్ నార్వే దేశస్థుడు వయస్సు 50వత్సరాలు, జన్మస్థానం ఆస్లో, పత్రికారచయితగానూ, నాటకరచయితగానూ, నవలాకారుడుగానూ, కథారచయితగానూ ప్రఖ్యాతి గన్నవాడు నాటక ప్రదర్శనములను కూడా నిర్వహించుతూ వుంటాడు

చెట్లతోపులో వున్న ఆయిల్లు, ఉత్తరపు వేపునుంచిచూస్తే ఎర్రగా వుంది పడమరవేపునా, తూర్పు వేపునా, ముఖ్యంగా దక్షిణపు వేపునా, రంగుఎండకు వెల్లిపోయి పాలేవంటి వర్ణంలో వుంది

ఆయిల్లు అలావుంటుందని అతను అనుకోలేదు ఎర్రగా వుంటుందన్న ఇల్లు తాళం తియ్యకుండానే, అతన్ని వెంటపెట్టుకుని ఇంటిచుట్టూ ప్రదక్షిణం చేయించింది. ఉత్తరపు వేపుకు రాగానే

'అదుగో ఎర్రగావుంది చూశావా?' అంది.

'నేను కాదన్నానా?' అంటూ ఆయువతి తలవెండ్రుకలవంక చూచాడు సహజంగా, ఆ జుట్టుకూడా యెర్రదాలు వర్ణంలో వుండవలసిందే; కాని యిప్పుడు, కంచువర్ణంలో లేదా పొత్తంగారం వర్ణంలో వుంది. అంతా మారిపోయింది అనుకున్నాడు.

'తాళంచెవి ఇదిగో' నాలుగు తాళం చెవులున్న ఒక తాళంచెవుల గుత్తిని చేతికిచ్చింది. పెద్దపెద్ద [illegible] నిర్మించివున్న అంత పెద్దయింటికి అంత చిన్న చిన్న తాళంచెవులేవిటా అబ్బా అని అతనికి ఆశ్చర్యమేసింది. అవేవో పట్నవాసాల గదులకు ఉండవలసిన బాపతు రకంగా వున్నయ్. ఇలాంటి యింటికి కనీసం, భోషాణం తాళంచెవి సైజులో పెద్ద తాళంచెవి ఉంటుందనుకున్నాడు.

ఆయువతి తన చేతికిచ్చిన తాళం చెవులలో వెదుకుతూ: 'ఇందులో ఏది?' అన్నాడు.

'ఊహించు- నేను ఏదో పుస్తకంలో చదివాను: తలుపు తాళం తియ్యవలసిన వాడు పురుషుడూ అని'

ఇద్దరూకలిసి యింటి చుట్టూతిరిగి, బూడిద వర్ణంలోవున్న పడమట వేపుకు వెళ్లారు సూర్యుడు ఇంకొక అరగంట కల్లా అస్తమించేస్థితిలో వున్నాడు దూరాన్నుంచి మంచుముసుగు అప్పుడే అలుముకుంటోంది. ఆ యింటికి రెండు [illegible]లా రెండు పరిక్షలున్నయ్

'తాళం తియ్యటానికి భయమేసిందా?' అన్నాడు మళ్లీ [illegible] తెప్పించటానికి అస్తమయ సంధ్యలో మిలమిలలాడుతున్న శిరోజాలను కొన గోట నిమురుతున్నాడు.

'ఇన్ని రోజుల్నుంచీ తాళం పడున్న తలుపులు తెరవటమంటే, ఎవరికిమాత్రం భయమెయ్యదు?'-అన్నది కందగడ్డలా ఎర్రబడిపోయినముఖంతో,

ఆగుత్తిలోవున్న అతి చిన్నతాళం చెవి తీసుకుని తిప్పిచూచాడు. అతని మనాయాసంగా, తలుపులు వాటంతటవే తెరుచుకున్నయ్—లోపలనుంచి ఎవరో తీస్తున్నట్టు.

'ఇదిగో! నేను నిజంగా చెబుతున్నాను—ఇంట్లోకి ముందు అడుగుపెటవలసింది స్త్రీ—ఈ మాట నేను మరో గ్రంథంలో చదివాను'—అతి ఆప్యాయంగా మెడమీద చెయ్యివేశాడు.

మెదడువాలు స్తంభించి అంతుకురాని విధంగా తీవ్ర విసుగుకున్నయ్. విషయం వెంటనే గ్రహించాడు

'నువ్వేదో తప్పుడు పుస్తకం చదివుంటావ్—బహుశా అది, తాళాలు పడున్న యిళ్ళసంగతై వుండదు!

ఇద్దరూ ఒక్క క్షణం వరండాలో అలానే నిలబడిపోయారు. ప్రక్కనున్న చెట్లక్రీనీడ యిద్దరిమీదా పడి మనుష్యులు నల్లబడ్డయ్

'సరే నీయిష్టం వచ్చినట్టేకానివ్వు' అంటూ వరండాలో పడున్న సామాను పెట్టెలు రెండూ ఎదురొమ్ముల మీదికి ఎత్తుకున్నాడు తన శరీరానికి ముందు భాగంలో ఏదైనా అడ్డం వుండాలనే అభిలాష, అతనికి తెలియకుండానే అతన్ని మనస్సులో పనిచేస్తోంది లోపలికి అడుగుపెట్టాడు. చీకటిమయం.

'లోపలికివెళ్ళి, కిటికీకున్న చిలకగడియ తియ్య—బయటనుంచి గట్టిగా అదిమిపడతాను'—యువతి కంఠం వరండాలోనుంచి వినిపించుతోంది చీకట్లో తడుముకుంటూ పడమరవేపుగావున్న కిటికీదగ్గిరికి చేరుకున్నాడు చిలకగడియ చేతికి తగిలింది లాగి చూచాడు. గట్టిగా బిగుసుకుపోయింది ఊడిరావటంలేదు. ఊడగొట్టటానికి ఏదైనా కావలసొచ్చింది.

'అక్కడే క్షణంనిల్చో—సుత్తేనా యేదేనా చూడాలి అన్నాడు, కిటికీ వెనక నిల్చుని.

సరిగా కిటికీముందే నిల్చునున్నదనుకున్నాడు. కాని ద్వారంలోకివచ్చి నిల్చుని మాట్లాడుతోంది

'అలా గోడపక్కగానడిచి వంటింటివేపుకు వెళు వంటింటిముందు, కుడిచేతిపక్కగావున్న అలమారాలో సుత్తి వుంటుంది-క్రింది అరలో'

ఆస్త్రీ సూచించిన ప్రకారం, కళ్లు మూసుకుని, చీకట్లో తడుముకొంటూ వెళ్లాడు. సరాసరివెళ్లి సుత్తీసుకుని, కిటికీదగ్గిరికి తిరిగొచ్చాడు.

'గట్టిగా అదిమిపట్టుకో'

'అపట్టుకు వున్నా'

ఆ కంఠధ్వనినిబట్టి కిటికీ ప్రక్కనే తొటన వెళ్లిమీద నిల్చునున్నదని గ్రహించాడు. సుత్తితో చిలకగడియ ఊడగొట్టాడు. బయటినుంచి కిటికీరెక్కలు తెరిచి రింగులు తగిలించింది కిటికీలోపలికి వెలుగుపడ్డది గదిలోవున్న సామానన్నీ ఒకటొకటే కంటపడుతున్నయ్ రంగువెయ్యని పెద్ద బల్లా, బల్లమీద నీలవర్ణపు పూలకూజా-అన్నీ అమ్మాయి వర్ణించినట్టుగానే వున్నయ్ ఇంతలోనే ఆ యువతి ప్రక్కకువచ్చి నిల్చునుంది. అతనిలో ఏదో ఉత్కంఠ కలుగుతోంది

'ఇక్కడే నా?'—అన్నాడు.

'ఆ!—ఇక్కడే'—

* * *

ఉదయానే లేచి బావిదగ్గిరికెళ్లి నీళ్లు తోడుకొచ్చాడు బొక్కెన్లు పుచ్చుకుని నూతిదగ్గిరనుంచి తిరిగివస్తూ తలెత్తి ఇంటివంక చూసి చిరునవ్వు నవ్వుకున్నాడు ఒక్క కిటికీరెక్క మాత్రం తెరిచివుంది మిగతాతలుపులూ కిటికీలూ అన్నీ మూసేసివున్నయ్ పాడుపెట్టిన యిల్లులా వుంది అప్పుడే ఎవరో తలుపులు పగులగొట్టి దోచుకుపోయినట్టుగా వుంది. కాని అలా లోపల ప్రవేశించింది తామిద్దరూ మినహా మరెవరూ కాదు రాత్రి ఆ చీకట్లో తినటానికి యేదైనా దొరుకుతుందేమో అని [illegible] తడిమిచూశారు త్రాగటానికి [illegible] దొరుకుతుందేమోనని పీపా పీపాలెంచి చూచారు ఆ చీకటిలోనే పడకగదిలోకి వెళ్ళి ఆయువతి దండానికి వేలాడుతున్న పక్కబట్టలుతీసి [illegible] పక్క వేసింది. పక్కవేస్తున్నంతసేపూ ఏదోలోలోపల ఆనందపడుతూ చిరునవ్వు నవ్వుకుంటోంది ఆ పెదవులనుంచి ఆమెలో అణిగివున్న ఒక ఆవేశం రేకెత్తగా పాటనురించుతోంది

పక్కబట్టలు మంచుకు తడిసినట్టు దమ్ముగ్గకున్నయ్. వాళ్ళ శరీరాల వేడిసోకి వెచ్చబడ్డయ్

* * *

ఉదయం, ఒంటిమీద ఆచ్ఛాదనేమీ లేకుండా చలిలోనే బయలుదేరి బొక్కెన్లుపుచ్చుకుని నూతిదగ్గరకి వెళ్ళాడు తిరిగివస్తూ తలపైకెత్తి ఇంటివంక చూచాడు. చుట్టూ కలియజూచాడు నిలువునా ఆకులురాలి గంగరావి చెట్లు వెలావెలాబోతూ చలిలోనిల్చునున్నయ్ వాటిమొదళ్ళు మంచుతో తడిసివున్నయ్ చేతి గడియారంవంక చూసుకున్నాడు. "వాటర్ ప్రూఫ్" అనే అక్షరాలు కంటబడ్డయ్ "షాక్ ప్రూఫ్" మాత్రంకాదు అని తనలోతను నవ్వుకున్నాడు రాత్రిగడియారం చేతి నుంచి తీసెయ్యటమే మరచిపోయాడు. తన ప్రియురాలికి [illegible] పోయిచూడాలి

లోపలికివెళ్ళి నీటిబొక్కెన్లు రెండూ కూలబెట్టాడు పొయ్యిలో నిప్పువేశాడు పొయ్యిదగ్గిరున్న చెక్కపెట్టెల్లో ఎండిన పుల్లలున్నయ్ పుల్లలమీద, పొందికగా తాటలు పేర్చివున్నయ్. ఇంట్లో వున్న ప్రతివస్తువు చూచినా, అతిపూర్వం ఆ ఇంట్లోవున్న వాళ్ళు చాలా పొందికగా కాపురంచేసుకున్న మనుషులని తేలుతోంది. వాళు అందులో కాపురంచేసింది ఎన్నాళ్ళక్రితమో కానీ, కాఫీకెటిలు శుభ్రంగాతోమి గట్టుమీద బోర్లించి వుంది గరిటెలూ గట్టా యితర పనిముట్లన్నీ కూడా పొందికగా గోడలకు తగిలించి వున్నయ్

అతను వంటింట్లో నిల్చునున్నాడు. ఆ అమ్మాయి నెమ్మదిగా లేచి పాదాలు చప్పుడు గాకుండా పిల్లిలా బయటికెళ్ళటం పసిగట్టాడు ఇంకా తాను మాతీకాకే వున్నాడనే భ్రమలో పెట్టాలనుకున్నాడు. తిరిగి లోపలికి వస్తున్న అడుగుల చప్పుడైంది. పొయ్యిమీద చిటపటలాడుతున్న కోడిగుడ్లు అమాంతందించి క్రిందపెట్టాడు. తాను వంటింట్లో వున్నాడనే [illegible] తెలకుండా.

రెండు నిముషాల్లో వంట యావత్తూ పూర్తిచేసేశాడు. [illegible] కోడిగుడ్డూ, టొమాటోలూ, వెన్నా, కాఫీ ట్రేలో అమర్చాడు తెల్లని దవలా గిన్నె పొయ్యిమీద పడేసి, ట్రేతో సహా పడకగదిలోకి బయలుదేరాడు. [illegible] గీతం నెమ్మదిగా పాడుకుంటూ ఆ అమ్మాయి మేలుకునే వుందని అతనికి తెలుసు అయినా నిద్రపోతున్నట్టు నటించ నిశ్చయించుకున్నాడు

అతను తీరాగదిలోకి వెళ్ళి చూసే సరికి ఆ అమ్మాయి నిద్రపోతోంది. నిజంగా నిద్రపోతోంది. అతని ఆనందానికి పట్టపగ్గాలు లేవు. ట్రేమీద వున్న గిన్నెలన్నీ బోల్తాలు కొట్టేటట్టుగా పరవశుడై ఊగిపోయాడు.

అతిప్రయత్నంమీద తమాయించుకుని ఆ ప్రమాదంనుంచి వాటిని కాపాడాడు పక్కకు చేరువలో వున్న బాటకౌయి చక్కల ప్పైటిమీద ట్రే నెమ్మదిగా దింపేశాడు. ముసుగు పైకెత్తి తానుకూడా నెమ్మదిగా పక్కలోకి చేరాడు. ప్రియురాలికి నిద్రాభంగం కలుగుతుందేమో అన్న భయంతో ఊపిరి కూడా గట్టిగా విడవటంలేదు. ప్రశాంతంగా పడుకుని నిద్రపోతోంది. నెమ్మదిగా లేచి ముఖంమీదికి వంగి పెదవులతో బుగ్గలు స్పృశించాడు.

నెమ్మదిగా కన్నులు విప్పిచూచింది—పెదవులు కలుసుకున్నయ్.

చివాల్న వెనక్కుతోసేసింది.

'చూడు! కాఫీచల్లారిపోతోంది'—

అతను పక్కలోనుంచి క్రిందికి దూకి ట్రే తీసుకొచ్చి పక్కమీద పెట్టాడు. ఒకొక్క ముక్కతీసి ఆ యువతి నోట్లో పెడుతున్నాడు. మంచంపట్టీమీదకూర్చుని తానుకూడా సిగరెట్ పీలుస్తూ! 'నీకాళ్ళు [illegible]గా వుంటయ్ సుమీ!—నేనెప్పుడు పరిశీలనగా చూడ్లేదూ' అన్నది.

'ఆడవాళ్లు మొగాళ్ళ కాళ్ళ సంగతి మాట్లాడొచ్చా!—నీ కాళ్లుమాత్రం అందంగా లేవూ?'—

'ఉన్నాయో లేవో నువ్వే చూడరాదూ?'

పక్కమీదనుంచిక్రిందికివంగి కాళ్లు ముట్టుకు చూస్తున్నాడు. గడియారం నెమ్మదిగా జారి నేలమీద పడ్డది

ఇద్దరూ దుస్తులు వేసుకున్నారు! ఏక్కడే సామానున్నదో ఎలా తెలుసుకో గలిగావ్?—అరె! వంట యావత్తూ చిట్కాలమీద యేర్పాటు చేసేశావే

'నేను ఇతరుల మాస్తగాదు—నువ్వు చెప్పే ప్రతిమాటా నేను చాలా జాగ్రత్తగా వింటూ వుంటాను ఇంట్లో యెక్కడే సామానుందేదీ నాకు అన్నీ తెలుసు'

'నేనుమాత్రం'—అన్నది ఇద్దరూ వరండాలో, వెల్తురులో కూర్చున్నాక 'నాకు తెలియకుండా వుండాలని నువ్వుపిల్లిలా అడుగులు వేస్తూ బయటికి వెడుతూవుండటం కూడా నాకు తెలుస్తూనే వుంటుంది'

'అయితే నేను వంటయింట్లో వున్నాననే సంగతి నీకు తెలుసన్నమాట'—అన్నాడు కోప మొచ్చినట్టు ముఖం కందగడ్డచేసుకుని పకపక నవ్వింది. 'నీకే [illegible]మాత్రం వదల్దు'- పగలబడ్డది.

ఇద్దరూ షికారు బయలు దేరారు. ఇలా ఎడంచేతి వేపుగా నడదాం, సరస్సు దగ్గిరికి చేరలోగా కొంచెం కాలుసాగుతుంది అన్నాడు.

ఆశ్చర్యపడుతూ అతనిముఖం వంక తెల్లబోయి చూసింది అయింటి దగ్గిరనుంచి సరస్సుదగ్గిరికి వెళ్ళటానికి రెండుదోవలున్నయ్ అందులో ఒక బాట ఏటవాలుగా దిగివెళ్ళాలి. ఆ త్రోవకిరుపక్కా పల్లేరు కంపలు ఎడంచేతి వేపున వున్న రెండో త్రోవ అలా చుట్టుతిరిగి వస్తుంది. శుభ్రమైన దారి కూడా.

పల్లేరు తీగలు కాళ్ళకు చుట్టేసుకుంటుంటే చికాగ్గా వుంటుంది. అన్నాడు.

ఇక్కడ పల్లేరుతీగ లేదే?

ఇక్కడలేవనుకో బాట చివర గచ్చపొదలదగ్గిర వున్నాయిగా, అన్నాడు

అక్కడికి వెడితే చిన్నపిల్లలు దసుకుంటారు కూడా.

ఏదియేమైనా, మనపిల్లగంట వయసుదేగా - పసిపిల్లలా [illegible] కళ్ళతో అతని వంక చూసింది. ప్రతిదీ ఇలా వుంటుందని, నాకు చూడక ముందే ఎలా తెలుస్తుందో చిత్రం

సమాధానం చెప్పకుండానే, అతను ఎడంచేతి వేపుగా దారితీశాడు కొంత దూరం పోయేసరికి ఒక చెట్టు కనుపించింది. ఆచెట్టుక్రింద ద్రాక్షతీగలు పెరుగుతున్నయ్ అతను యిన్ని ఆకులు కోశాడు ఇద్దరూ నములుతున్నారు.

చిన్నప్పుడు ఇక్కడికొచ్చి ద్రాక్షపళ్లు కోసుకు తినేదాన్ని

అవును జ్ఞాపకం వస్తుంది - ఇంకా కొంచెం క్రిందికి దిగితే ఊదారంగు పూలు గుత్తులు గుత్తులుగా వుంటై'— అన్నాడు.

'అమ్మదొంగా!—నువ్వు నన్ను మోసంజేస్తున్నావ్—నువ్వు వెనకెప్పుడో ఇక్కడికొచ్చినట్టున్నావ్'

ఇద్దరూ చెరువు దగ్గిరకెళ్ళారు. అతను గబగబా దుస్తులువిప్పేసి అక్కడున్న ఒక రాతిబండమీది కెక్కి అమాంతం నీళ్ళలోకి దూకేశాడు తను ఒడ్డునేనుంచి చూస్తోంది.

అతను నీళ్ళలోనుంచి తెప్పున పైకి తేలాడు:

'[illegible] ఇంకా గుడ్డలన్నా విప్పకుండా ఒడ్డునే నిల్చునున్నావ్'

తనుకూడా దుస్తులు విప్పేసి ఒడ్డున మునిగి అతనిదగ్గిర తేలింది. చలికి గజగజలాడుతూ ఒకళ్లచేతులు ఒకళ్లు పట్టుకొని ఒడ్డుకు యీదుకొచ్చారు.

ఇద్దరూ మళ్ళీ దుస్తులు వేసుకున్నారు 'ఇదుగో ఇక్కడనుంచి కొండమీదికెక్కుదాం, కొండకొప్పుమీద రాత్రిపగలూ ఒకటిగానే వుంటుంది' అన్నాడు

'నిజం ఒప్పుకో తీరాలి—నువ్వు యిదివరకు వచ్చావా లేదా'

'నేనెప్పుడూ యిక్కడే వున్నాను—నువ్వు యీ ప్రదేశాన్ని గురించి నాకు చెప్పినదగ్గిర్నుంచీ నేనిక్కడే వున్నాను.

'ఊహాలోనా—నిజంగా రాలేదుగా'—

'నిజమేంటి?—ఇంతకంటే'—

'నా బాల్యంకంటేనా'—

'నీకంటే'—

ఇద్దరూ మైదానంమీదికి చేరుకున్నారు.

'అరె! పువ్వులేవీ!'—

అతను అమాటఅనేసరికి అక్కడ పువ్వులు లేవనే సంగతి గ్రహించింది. అన్ని ఋతువుల అనుభవాలనూ మిళావుచేసి తన మనస్సు తన్ను భ్రమ పరిచిందని తెలుసుకుంది.

* * *

అతను నిద్రపోతున్నాడు చీకట్లో లేచి తాను బయటికి వెళ్ళింది. నేలమీదపడ్డమంచు పాదాలకు చల్లచల్లగా తగులుతోంది ఇంటి చుట్టూ తిరుగుతోంది బూడిదవర్ణంలోవున్న మూడు వేపులగోడలూ చూచింది అక్కడ నుంచి ఆ యేటవాలు త్రోవవెంట సరస్సు దగ్గిరికి బయలుదేరింది. పల్లేరు తీగలూ పాదాలకు చుట్టేసుకుంటున్నయ్. ఉడిదుడుకుగా వున్న ఆరాళ్ళ గుట్టలమీద కూర్చుని నెమ్మదిగా [illegible] ఒక్కొక్కమెట్టే క్రిందికి దిగుతోంది మంచుకు తడిసిన కొండరాళ్లు జెయ్యిజారిపోకుండా అతిభద్రంగా క్రిందికి దిగి సరస్సు ఒడ్డుకు చేరుకుంది అంతా బురదబురదగా వుంది; చిన్నప్పుడు తాను పడవల్ని ఒడ్డుకీడ్చిన చోటు. ఒడ్డున నిల్చుని అద్దంలా, దళసరిగా [illegible]గా వున్న తటాకం మీదికి చూస్తోంది సరస్సుచుట్టూ చెట్లు నల్లగా అద్దానికి చట్రంవేసి వున్నయ్ చెట్ల కొమ్మలసందునుంచి తళుకు తళుకుమంటూ నక్షత్రాలు మెరుస్తున్నయ్ ఆనక్షత్రాలు భూమికి యెంతో దగ్గిరలో వున్నట్టు కనుపించుతున్నయ్ 'ఇక్కడ కూర్చునేదాన్ని' అనుకుంటోంది.

రేవులో ఒక్క చిన్న డింగీకూడా లేదు అయితే, ఏ క్షణంలోనైనా, ఒక చిన్న పడవ తటాకంమీద కనుపించవచ్చుననీ, ఆ పడవ ఒడ్డుకు చేరగానే, బంగారు తలవెండ్రుకలున్న ఒక చక్కని [illegible] పడవలోనుంచి చెంగున ఒడ్డుకు దూకవచ్చుననీ ఊహించుతోంది ఏవో కంఠధ్వనులు వినపడవచ్చునని కూడా ఊహించుతోంది అక్కడినుంచి మళ్ళీ వెనక్కు తిరిగి కొండబాట వెంటబడి నడిచి వచ్చేసింది ఇంటి దగ్గిరికి చేరువుంది; ఎర్ర గోడ కనుపించింది; ఎర్రరంగు చీకట్లో నల్లగా కనుపించుతోంది; అలాంటి తరుణంలో, బాల్యదశలో వుండగా తన్ను ఎలాంటి ఊహాలు ఆవరించేవో, అదేరకం అనుభూతి కలుగుతోంది తన తల్లి, తండ్రీ, అక్క చెల్లెళ్ళు, అన్నదమ్ములూ అంతా లోపల వున్నట్టు తను బయట తిరుగుతున్నట్టు ఇంట్లో దీపాలన్నీ ఆరిపోయి వున్నట్టు తన రహస్యాలేమిటో తనేమిటో వాళ్ళకు అర్థంలేకుండా తను హాయిగా వున్నట్టూ భ్రమ కలుగుతోంది.

'అతను లోపల పడుకున్నమాటే అబద్ధం' అనుకుంది. మనస్సుకు ఏదో వెంగతీరినట్టు. 'లేదు లేదు అతను లోపల లేడు' అని తనకు తను నచ్చచెప్పుకుంటోంది—

ఆభ్రమ క్షణంలో అంతరించిపోయింది. అతను నిజంగా లోపలున్నాడన్న వాస్తవిక స్ఫురణకలిగి భయమేసింది అతను లోపలున్నాడంటే చికాకేసింది కాని అతను లోపల వుండటంవల్ల తనకు యేదో భద్రత వున్నట్టు తోచింది తనమనస్సేమిటో తనకే అర్థంకాక అయోమయమై పోయింది

'అసలు నా ఆందోళన యేమిటి? నామనస్సు పడుతున్న వేదనయేమిటి? తనలో తనే మథనపడుతోంది, పెద్దవాళ్లతో విసుగెత్తినప్పుడు పగటికలలు కంటూ పైకెగిరిపోయేందుకు వీలుగా బాధ్యతా రహితమైన బాలిక జీవితానికి అంటిపెట్టుకు కూర్చోవాలని చూస్తున్నానా? ఏమిటి నేను పడుతున్న వేదన?'-

ఇంటి దక్షిణపు వేపుకు వెళింది- పాత వెండివర్ణంలోవున్న గోడవేపుకు వెన్నెలరేఖలు పాటనురించుతున్నయ్. కలువల కొలనువంక చూసింది ఆ కొలనుమీద, పొగమంచు, గోపురాలు గోపురాలుగా, వలయాలుగా, బొమ్మల్లా కిరీటాలుగా, కలికితురాయిల్లా, వీర యోధుల్లా, పెద్దపెద్ద వృషభరాజుల్లా, మాంత్రికులు సృష్టించిన కథల్లోని విచిత్రమృగాల్లా అనేక చిత్రవిచిత్ర రూపాల్లో ఆకాశానికి లేస్తోంది ప్రాచీనకాలపు ఆభరణాలు ధరించిన స్త్రీ పురుషరూపాలు కూడా కనుపించుతున్నయ్. సంగీతం కూడా వినిపించుతున్నట్టు భ్రమ కలుగుతోంది ప్రమాదకరమైన ఆకలువల కొలనుమీద దేవగణాలూ, భూతగణాలూ నాట్యం చేస్తున్నయ్. అక్కడికి వెళ్లకూడదు రెండో సరస్సు దగ్గిరికి క్రింద కాళ్లు ఊబిలో దిగబడిపోతున్నట్టని పించింది 'నేనిక్కడ ఒంటరిగా వున్నా-ఇంకెవళ్ళూ లేరు' అనుకుంది

అంతా చిన్నప్పుడు మోస్తరుగానే వుంది, గట్టిగావున్న నేలమీదకు చేరుకుంది చలికి ఒళ్లంతా గడ్డకట్టుకు పోతూనేవుంది కాని అక్కడ స్థిమితంగా కూర్చుని చిన్నప్పుడు పాడుకున్న పాట గొంతెత్తి బిగ్గరగా పాడుతోంది

గాలిమీద
తేలి పోయే
వాలుకన్నా
లెవరూ?—
ఆకాశానా
ఆడిపోయే
అంచ[illegible]
లెవరూ?—
రండి! రండి! రండి!
ఆటలాడ రండి
దోబూచి దోబూచి
దాక్కొండి ఒళ్లో!
చిన్నారి పొన్నారి
చిట్టి చిట్టికలలు
కలలై గాలిలో
కలిసిపోతాయి
[illegible]తో మునపెల్ల
పెదవోయేను—
కన్నారి కలలెల్ల
కొగిపోయేను—

ఆ పాటలో ప్రతిముక్కా తనకు జ్ఞాపకంవుంది చిన్నప్పుడు ఆ పాట గాలిలోకిపాడితే దేవకన్నెలు మారు పలికేవారు కూడా

'ఇప్పుడు అలాలేదేం— ఒంటరిగా ఉన్నానని ఊహించుకున్నానే గాని నిజానికి ఒంటరిగా లేనట్టున్నాను

'అదెప్పుడో పదమూడు సంవత్సరాల నాటిమాట ఇప్పుడు అన్నీ మారి పోయాయి'

'ఇక లోపలికి వెళ్ళాలి' కళవళంగా గొణుక్కుంది. చలికి దవడలు వణికాయి

గప్పునఅతను జ్ఞాపకంవచ్చాడు.

ఇంటికి పరుగెత్తుకొచ్చింది అతను ఒకవేళ ఇంట్లోలేడేమోనని గజగజ వణికింది అతను నిద్రపోతుంటే నిద్రాభంగంకలిగించకుండా ప్రక్కనునిల్చుని చూసుంది అతను తనమనస్సులోతులన్నిటినీ ఊహించి గ్రహించకుండా మనసుమరచి నిద్రపోతున్నప్పుడు ప్రక్కనునుంచి చూస్తూ మనసారా ప్రేమించుతుంది

మంచుతో తడిసిన ఫ్రాకుకుచ్చెళ్ళు దబదబలాడుతూ, తీరా ఇంటిముందు వచ్చేసరికి అతను వరండాలోనే ఎదురైనాడు మబ్బురంగు పైజమాలు తొడుక్కున్నాడు మొదట్లోఅదాట్న అతన్ని గుర్తుపట్టలేకపోయింది. అలాంటి గుడ్డల్లోవుండగా అతన్ని ఎప్పుడూ చూళ్ళేదు సాంతం దిగంబరులైన కాలంలో వున్నప్పటికంటే యిప్పుడు మరింత సన్నిహితుడుగా కనుపించుతున్నాడు

'నువ్వు రావటం నాకెంతో ఆనందంగా వుంది' అంటూ ఆలింగనంలోకి అలుముకున్నాడు

గజగజా వణికింది అతని ఆలింగనంలో కుదబడిపోయింది ఆకాశాన నక్షత్రాలు నవ్వుతున్నయ్, అతని అవయవాల వెచ్చదనం, తనలోకి వ్యాపిస్తున్నట్టు తోచింది.

'అసలు, నీకు ఎలా తెలిసింది. నేను అట నిద్రపోతున్నాను గా'

'తెలీదు—ఊహించాను'

'బలేవాడివి—ఎప్పుడూ ఏదో ఒకటి ఊహించుతూనే వుంటావ్— ఇంకేం ఊహించావ్ పిలడా!'—

'నేను యేమి ఊహించానో చెప్పనా?—ఒక అమ్మాయుంది—ఆఅమ్మాయి నాకు తెలుసు—ఆ అమ్మాయి తన చిన్ననాటి చరిత్రను కలగన్నది కలగని నాకు తెలియని అమ్మాయిగా మారిపోయింది'— అన్నాడు 'అరె! మంచుకు తడిసి ముద్దయిపోయావే లోపలికి పోదాం రా'

'వద్దొద్దు మరోసారి ఊహించు— ఏది జరిగిందో చెప్పు'—

'అతను నిద్రపోతున్నట్టు చూచింది—చాలా ఆశ్చర్యపడ్డది—అప్పుడే తన మధుర సామ్రాజ్యం వైపుకు నడచిపోతోంది. ఆ లోకంలోకి అతను రాకుండా తను ఒక్కతే పోవాలనుకుంది.

'చెప్పు చెప్పు!—ఇంకా'—

'కాళ్ళకు చెప్పులుకూడా లేకుండా బయటికి బయలుదేరింది ఇంటిచుట్టూ తిరిగింది'

'ఆఁ—తరువాత ఎక్కడికివెళ్ళింది?

'ఎక్కడికివెళ్ళిందా?—నిట్టనిలువుగా వున్న పల్లేరుకంపల బాటవెంట బయలుదేరింది. బాటచివర ముళ్లపొదల దగ్గిరకెళ్లి భయం తెప్పించుకోవాలనుంది'

'భయపడ్డదా—ఊ—త్వరగా చెప్పు—భయమేసిందా?'—

'కొద్దిగా భయమేసింది—కానీ అనుకున్నకొద్ది [illegible] సరస్సు దగ్గిరనుంచి మళ్ళా తిరిగి యింటికొచ్చేసింది ఇంటివంక చూసింది పూర్వం తన రహస్యాలేవీ ఇతరులకు తెలీకుండా హాయిగా వుండేదాన్ననుకుంది'

[illegible]గా ఉన్న దుస్తులలోనుంచి అతని శరీరమంతా తన శరీరానికి తగులుతోంది. చెవిలో గుసగుసగా—'ఇంకా' అన్నది.

'అతను యింట్లో పడుకున్నాడన్న సంగతి స్ఫురణ కలిగింది—హాయిగా లేననుకుంది'

'ఆ... ఆ. చెప్పు చెప్పు—చెప్పకుపో'

'ఆ అబ్బాయి అమ్మాయి చిన్ననాటి మనిషి కాదు—పైగా తెగ ఊహించుతాడు. మనసంతా నలుమూలలా గాలించి ఎక్కడే రహస్యం వున్నా ఇట్టే పసిగట్టేస్తాడు. అలాంటిన్ని అర్థం చేసుకోవటం ఆ అమ్మాయికి కష్టంగావుంది—తన రహస్యాలన్నీ అతనికి తెలిసిపోతున్నాయిగా మరి'

'తరవాత..'

'కలువల సరస్సుదగ్గిరికి వెళ్ళింది—ఏదో కావాలని వెదవిపడ్డది'—

'ఏమిటి ఆ అమ్మాయి కావాలనుకుంది?. చెప్పు చెప్పు ఆ సంగతి చెప్పు.'

'అదే అర్థం కావటంలేదు బహుశా, యేదీ యే విధమైన మార్పూ లేకుండా, అంతా పూర్వంలాగే వుండి పోవాలనుకుంటోందల్లే వుంది—అదే సరిగా అర్థం కావటంలేదు'—

'అయితే—అంతా పూర్వంలా లేదా?'—

నెమ్మదిగా ఆలింగనంలోనుంచి వదిలిపెట్టాడు:

'ఎలా వుంటుంది?—పూర్వం మొక్కలుగా వున్న చెట్లు ఇప్పుడు ఎంతో ఎత్తు పెరిగినై'

'ఆ..'

'చెట్లు పెరిగాయి—కలువలు పూసేలేదు—పదమూడు సంవత్సరాల క్రితం, సరస్సు నీటిలోనుంచి వినపడ్డ మాటలు యిప్పుడు తనకి వినిపించటంలేదు'

'ఎలాంటిమాటలు — నీళ్లలోనుంచి మాటలు వినిపిస్తాయా?'

'హఠాత్తుగామనసుకుతోచి తరవాత ఆలోచించి చూచుకుంటే విచిత్రంగా కనుపించేలాంటి మాటలు అంతా పూర్వంలాగానే వుంటే వాటికి కొంత ప్రాధాన్యత వుండేది మాటలు

'అంతా మారిపోయినట్టేనా' గజగజ వణుకుతూ ఉద్రేకంగా అడిగింది

'ఆ అంతా మారిపోయింది-అదే ఆ అమ్మాయి ఆందోళన.

శరీరం వెచ్చబడ్డాక అతని దగ్గరనుంచి రెండడుగులు వెనక్కు వేసి వెన్నెలకాంతిలో అతన్ని ఆపాదమస్తకం తిలకించుతోంది వెన్నెలరాత్రి ప్రశాంతంగా వుంది

'ఇంకా ఆ నీలిపైజామా తొడుక్కునుండాలిసిందేనా? అన్నది'

'లేదు' అంటూ క్రిందికి జారవిడిచేశాడు

'మరి నీవో?'

'నాకూ అక్కరలేదు—ఇక నువ్వు ఊహించుకోవలసిన అవసరంలేదు'

ఇద్దరూ కలిసి ఆ పరిసరంలోవున్న పర్వతసానువులనీ కలియదిరుగుతున్నారు ఇప్పుడు ఆ చుట్టుపట్ల వున్న సరోవరాల పేర్లన్నీ అతనికి చెప్పక్కర్లేదు నగరంలో వుండగా అన్నీ అభివర్ణించి చెప్పింది అతనూ ఆ విషయమంతా శ్రద్ధగాఅవగతం చేసుకున్నాడు.

అలాగైతే ఆ అమ్మాయిని ఆ శైశవదశనుంచీ నేను యెరిగివుండాలిసిందే- ఆ బాలికని తిరిగి సృష్టించటానికి నేనుకూడా సాయపడతాను' అనేవాడు

ఇంటికి తిరిగి వస్తున్నారు. వస్తున్న వాళ్లు ఇద్దరూ ఒకరినుంచి ఒకరు దూర దూరంగా నడిచి వెళ్లిపోతున్నారు. ఇద్దరూ నటించుతున్నారు. ఒకరినటన ఒకరికి అర్థమౌతూనే వుంది. ఇద్దరూ అతిపూర్వం పరిచయమున్న వాళ్లను కాగూడదు ఏ చెట్ల తోపులోనో హఠాత్తుగా క్రొత్తవాళ్లలా కలుసుకోవాలి.

అతను యింటిచేరువలో వున్న చెట్లతోపుదగ్గిరికొచ్చాడు. వెన్నెలపడి చెట్లు వెండిలా మెరుస్తున్నయ్. ఆ యువతికూడా అక్కడికి మరోత్రోవ వెంట వచ్చింది. ఆ స్త్రీ హృదయం ఆనందంతో నిండిపోయింది నన్ను తిరిగి సృష్టించావు-ఇప్పుడు నేను నీదాన్నే

అతను తన కృతజ్ఞత తెలియజేయాలనుకున్నాడు ఇద్దరి హృదయాలూ ఏకమౌతున్నట్టు ఒక మధురమైన ఆవేశం కలిగింది. మాటాడలేకపోయారు

'ఇక మనం వెళ్ళిపోదాం, వెళ్లిపోవటమా'

'అవును ఇది మన సమాగమస్థలం. దీన్ని జ్ఞాపకం పెట్టుకుని మనం కలుసుకోవాలి'

'నీకు విచారంగావుందా? మన మిద్దరం యిక్కడ వుందామని వచ్చాం. నీ బాల్య స్మృతులను అందుకోవాలనుకున్నాం'

'కృతజ్ఞురాలిని ఇప్పుడు నా బాల్యం కూడా నీకు వశమైంది'

ఆ సమాధానం చాలా విచారసూచకంగావుంది దాని అర్థమేమిటో అతనికి బోధపడ్డేదు. మార్గమంతా క్రొత్తగా వుంది యింటి బూడిదవర్ణపు గోడ దూరాన చెట్లసందునుంచి కనుపించుతోంది. ఇద్దరూకలిసి యింటి దగ్గిరికి చేరుకున్నారు. ఆట పూర్తి అయింది.

ఇంట్లోకివెళ్ళి ఇల్లు శుభ్రంచేశారు. పక్కబట్టలు తీసి దండానవేసింది. అతను బొక్కెనలో నీళ్లు పారబోసి మూల బోర్లించాడు. ఎక్కడివస్తువు అక్కడ పూర్వంవున్న మాదిరి సర్దేశారు. ఇకకిటికీ ఒక్కటే మూయవలసి వుంది. 'బయటికివెళ్లి కిటికీ రెక్కలు నొక్కు నేను లోపలనుంచి చిలక తగిలిస్తాను' అన్నాడు,

'కాదు నువ్వేవెళ్లినొక్కు నేనే లోపలనుంచి గడియవేస్తాను'

అతను తిరిగిచూడకుండా బయటికి వెళ్లిపోయాడు. లోపలనుంచి గడియ వేసింది ఇల్లంతా చీకటిగావుంది. అంతా సరిగా పూర్వంలాగేవుంది. మంత్రముగ్ధయైన రాచకన్య చీకటిలో వుంది. మంత్రప్రభావంనుంచి తప్పించగల రాజకొడుకు యింకా రాలేదు దిగజారని కన్నీటితో కనురెప్పలు బరువులెత్తుతున్నయ్.

'సరిగా ఊహించి బయలుదేరుతున్నావా' అని కేకపెట్టాడు - వెనక నాన్న అలా కేక పెట్టాడు' అనుకుంది.

బయటనుంచి కేక వినపించలేదు.

'సరిగా పూహించగలిగితే లోపలికొచ్చి నాకు సహాయ పడటానికి

(6-వ పేజీ చూడుడు)

మేము
అన్నిరకాల మిల్లు సరుకులను
ఎక్స్ మిల్లు/ఫాక్టరీ ధరలకు
దిగువ తెల్పిన ఇతర రకాలను
బహు సరసమైన ధరలకు
ఇచ్చెదము

- పట్టు, నూలు చీరెలు
- సిల్కు చోళీలు
- మైసూరు క్రేప్ చీరెలు
- ఇంగ్లీషు లాన్సులు, [illegible]లు
- ఎంబ్రాయిడర్ చీటీలు, స్విస్ వాయిల్‌లు వగైరా, వగైరా.
- సాదా మరియు అద్దకపు [illegible]లు
- జార్జెట్‌లు
- బ్రోకేడ్‌లు

ఎస్ప్లనేడ్ స్టోర్సు,
299, నేతాజీ సుభాస్ చంద్రబోసు రోడ్డు, మద్రాసు-1.

రు. 1-14-0 లు మాత్రమే పెట్టుబడి పెట్టి
రు. 1024/-లు సంపాదించండి
వివరములకు వ్రాయండి
ఇండియన్ నేషనల్ పాలసీ కంపెనీ
(Money Circulating Scheme)
పో. బా. నం 889 జి పి ఓ. కలకత్తా,
స్థాపితము — 1935

ఇండియాలో ఇటువంటి కంపెనీలలో ఇదే మొదటిది స్థాపింపబడినప్పటినుండీ ఈ కంపెనీ ఎక్కువపేరు ప్రఖ్యాతులతో ప్రజలకు సేవ చేయుచున్నది





చరిత్రాత్మకమైన హిందూదేశము

శ్రీకృష్ణ భగవానుని ఆలయము - ద్వారక

తేజోవంతము, ప్రశాంతము, బహుకళాపూర్ణములుగ ప్రాచీనము అవతార కాలమున ఆయన నివాసస్థానముగైన శ్రీ కృష్ణభగవానుని ఆలయము భక్తి తత్పరులైన హిందువులకు శాంతిదాయకమైనది ఆసేతు హిమాచల పర్యంతం అనేకులు ఈ పవిత్ర[illegible]లో ప్రాణ[illegible]వలెనని గాఢంగావాంఛిస్తుంటారు.

ఇండియాలో అనేక ఇతరచోట్లలోవలె ఇక్కడకూడా బ్రూక్ బాండ్ వారి స్వంత సేల్స్‌మన్ స్థానిక డీలర్లకు, టీ అంగళ్లకు నిరంతరం సొగసైన తాజా బ్రూక్‌బాండ్ టీ సప్లయి చేస్తున్నారు.........

బ్రూక్‌బాండ్ తేయాకు
శ్రేష్ఠమైన దేశీయ పేకట్లలో
సర్వోత్తమమైన దేశీయ తేయాకు

for
Sparkling
TEETH
use
"Neem"
TOOTH PASTE
టూతుపేస్టు వాడండి దంతములు తెల్లగానుండును చిగుళ్లు ఆరోగ్యముగానుంగట్టిగానుండును వింటూకేపేను వాడండి వేపచెట్ల పారంపరిగినది
Neem TOOTH PASTE Calchemico
A Calchemico PRODUCT

మద్రాసు ఆఫీసు:
6/149, బ్రాడ్వే, జి. టి. మద్రాసు.

ఆర్థిక చిక్కులతో విచారంగా ఉన్నదా?

మీ సమస్య పరిష్కారమవుతుంది మీరు మంచి ఆదాయం గడించుకోవచ్చును. పూర్తి వివరములకు వ్రాయండి.

VIJAYARAJAN WATCH Co,
89, Princess Street,
P O Box 2357, Bombay 2

మంచి జీతము, కమీషనుమీద ప్రతిచోట ఏజంట్లు కావలెను.
HVB

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్.
స్థాపితము: 1923.
హెడ్డాఫీసు: మచిలీపట్టణము
సీజను డిపాజిట్లు

మా బ్యాంకుయొక్క అన్ని బ్రాంచీలయందును సీజను డిపాజిట్లు మూడుమాసములు మొదలు నాలుగుమాసములవరకు ఈ దిగువ నుదహరించినవిధముగ యిప్పుడు తీసుకొనబడును.

(ఎ) రు 1,000 లు, ఆ పై మొత్తములకు నూటికి సంవత్సరమునకు రు 3-0-0చొ॥వడ్డీయివ్వబడును
(బి) రు 10,000లు, ఆ పై మొత్తములకు నూటికి సంవత్సరమునకు రు 3-4-0చొ॥వడ్డీయివ్వబడును
(సి) రు 25,000 లు, ఆ పై మొత్తములకు నూటికి సంవత్సరమునకు రు 3-8-0చొ॥వడ్డీయివ్వబడును

యిటువంటి డిపాజిట్లన్నియు 31-8-52 తేది తరుపరి నిలువ వుండరాదు.

ఏలేశ్వరపు రామచంద్రమూర్తి
ఎం. ఏ., సి ఎ ఐ ఐ బి
జనరల్ మేనేజరు.

రేడియోలు

డ్రై బ్యాటరీ/ఏ సి/డి సి /7 వాల్వుల, ఆర్ సి ఏ. లైసెన్సుగల 3 బాండ్ల అఖిల ప్రపంచపు అమెరికన్ పోర్టబుల్ రేడియోలు, కొద్ది స్టాకు మిక్కిలి తగ్గింపు లిస్టు ధర రు 595. అమ్మకపు ధర రు 298 వివరం టెలిగ్రాం ఇవ్వండి Manocha Ltd, 61, The Mall, Lucknow టెలిగ్రాం. "Manocha Lucknow."

పాలసుగంధ లేహ్యం

సవామేహములు మేహపొడలు, మచ్చలు, కురుపులు, చర్మవ్యాధులు కుష్టు మలబద్ధము, కీళ్లనొప్పులు మొదలగు వ్యాధులను తుదించుటలో అద్వితీయమైనది 2 డబ్బీలు గాని 20 తులముల డబ్బీ రు 2-0-0 పోస్టేజి ప్రత్యేకము.

వి.సి.ఏ అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం పెరిదేపి. (నెల్లూరు జిల్లా.)

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి.

గ్రంధసమీక్ష

శ్రీ వావిళ్ళ వేంకటేశ్వర శాస్త్రిగారి షష్టిపూర్త్యుత్సవ సన్మాన సంపుటము

8-4 1948 నేదీన ఆంధ్ర యూనివర్సిటీ వైస్‌చాన్సలరు డాక్టరు సర్ కట్టమంచి రామలింగారెడ్డిగారి అధ్యక్షతను నెం 490 తిరువత్తూరు హైరోడ్ మద్రాసున జరిగిన భాషోద్ధారక శ్రీ వావిళ్ళ వేంకటేశ్వర శాస్త్రిలుగారి షష్టిపూర్తి సభా సమావేశ వృత్తాంతములు, సందేశములు గల 240 పుటల గ్రంథం- పై చెప్పిన వృత్తాంతములు సందేశములు మాత్రమే గాక యీ గ్రంథంలో చాలా మంది పండితులు రచించిన సాహిత్య పరిశోధక వ్యాసములు సుమారు 30 అమూల్యములైనవి చేర్చబడి ఉన్నాయి గ్రంథాలయములలో ముఖ్యముగా ఉండదగిన గ్రంథం ప్రతులు కావాలంటే వావిళ్ల రామస్వామిశాస్త్రిలు అండ్ సన్స్, మద్రాసు అని వ్రాయాలి.

జాతిరత్నాలు

గ్రంథకర్త శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవిగారు, "సుశీలావాడి"- హిమాయతునగరు హైదరాబాదు (దక్కను) ఈ పుస్తకంలో (1) లక్ష్మణ దేవర నవ్వు (2) సత్యభామ సరసము (3) ధర్మాంగద చరిత్ర (4) ధర్మరాజు జూదము (5) ఊర్మిళా దేవి నిద్ర- కలవు. పై చెప్పిన వానిలో ధర్మరాజు తప్ప మిగిలిన నాలుగు కథలును పదసహితముగ హైదరాబాదు రేడియో నిలయము నుండి ప్రసారితములైనవి వానిని కొంత మార్చి "ధర్మరాజు జూదమును" చేర్చి యీ గ్రంథరూపమున గ్రంథకర్తచే ప్రచురింపబడింది పై చెప్పిన సంప్రదాయ సిద్ధములగు స్త్రీల పాటలలోని సాహిత్య మాధుర్యమును గూర్చి సరస్వతీదేవిగారు విపులంగా విమర్శించి వ్రాశారు. శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారు యీ గ్రంథానికి పీఠికను వ్రాశారు ఇది రమారమి 100 పేజీల గ్రంథం. మన స్త్రీల పాటసాహిత్యంమీద మన పురుషులకు కూడా కొత్త మక్కువ కలిగించే గ్రంథం ఇది. వెల 1-8-0 పై చెప్పిన అడ్రెసుకే గ్రంథకర్తకే వ్రాయాలి.

పతిత జీవులు

గోర్కీ రచను మూలాధారంగా గ్రహించాలి శ్రీనివాసవాస చక్రవర్తి గారు "పతితజీవులు" అనే నాటకం వ్రాశారు కథావస్తువు సంఘంలోని క్రింది తరగతి జనుల జీవితానికి సంబంధించినది కష్టజీవుల శ్రమజీవుల నైతిక పతనానికి వారి ఆర్థిక దుస్థితికి ఉండే అన్యోన్యాశ్రయ సంబంధం యీ నాటకంలో ప్రదర్శింపబడింది పాటకజన గ్రామ్యవచనం. వారి అసభ్యభాష యథాతథంగా యీ గ్రంథంలో ధైర్యంగా గ్రంథకర్త ప్రయోగించి యున్నాడు. (Lower Depths) అనేది యీ గ్రంథమునకు మూలం వెల రూ 1-8-0, ప్రతులు కావాలంటే, సాహితీ పబ్లికేషన్సు, బకింగుహాంపేట (పోస్టు) విజయవాడ

నూతన ఆదర్శ వాచకములు

ప్రకాశకులు. శ్రీ ఆత్మారాం అండ్ కో, రిజస్టర్డు ఎడ్యుకేషనలు పబ్లిషర్సు, అనంతపురం 1 వ ఫారం (మొదటిభాగం) వెల 0-12-0, 2 వ ఫారం (రెండవభాగం) వెల 0-8-0, 2 వ ఫారం (మొదటిభాగం) వెల 0-14-0; 2 వ ఫారం (రెండవభాగం) వెల 0-10-0, 3 వ ఫారం (మొదటిభాగం) వెల 1-0-0, 3 వ ఫారం (రెండవభాగం) వెల 0-12-0, గ్రంథకర్తలు విద్వాన్ చిట్టా రామకృష్ణరావు బి. ఏ బి ఇడి అధ్యాపకుడు యల్ యం హైస్కూలు, గుత్తి విద్యారత్న, సాహిత్యసరస్వతీ, నూకల పాటిపేరరాజు, రిటైర్డు తెలుగు పండితుడు; విద్వాన్ శోష్యము జనార్ధన శాస్త్రి ప్రధాన పండితుడు, మ్యునిసిపల్ హైస్కూలు తాడిపత్రి ఈ [illegible] సాహిత్య వాచకములు ప్రభుత్వ నూతన ప్రణాళిక ననుసరించి వ్రాయబడినవి.

32 సంవత్సరముల అనుభవము గల
రెడ్డి అండ్ కో.(రిజిష్టర్డ్)
సర్వమహాచర్మరోగనిపుణులు
కుష్ఠు, బొల్లి కిగ్యారంటిచికిత్స
కేటలాగు ఉచితము.
రెడ్డి అండ్ కో., గొల్లపురం
(వయా తణుకు. తూ.గో. జిల్లా)

తెలుగు సాహిత్యములో స్త్రీల పాటలు

శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి

(గత సంచిక తరువాయి)

వరుసపాటలు వదినగారి మీదనూ బావగారి మీద నూ వియ్యాలవారి మీద ను వరుసలతో కూడిన హాస్యరసముతో నిండిఉంటాయి

సామాన్యముగా ఈ పాటలలో సత్యభామాదేవినీ- ఆదిలక్ష్మినీ పేర్కొంటారు తలుపులు తీయుమనటములో హృదయకవాటము తెరువుమన్న అర్థము స్ఫురింపచేస్తూ ఉంటుంది

అప్పగింతల పాటలు—ఇవి కరుణారస భూయిష్ఠమైనవి కన్యక తలిదండ్రులు తమబిడ్డను అత్తమామలకు భర్తకు వివాహమైనతరువాత అప్పగించునపుడు పాడేవి

కోడలా మీ సొమ్ము కొడుకు మీసొమ్ము
ఆడవారికన్న అలసం లేనమ్మ
సిరివంటి కోడలు మరువంటి కొడుకు
ముకుతకో నీ భాగ్య మహిమ యేమమ్మ
మా బాలకాదు-మీ బాలయా సుమ్మీ
మెల్లగా చెప్పుతో పని చేర్పవమ్మ

ఇటువంటిదే మరొకటి వాడుకలో ఉన్నది.

అత్తగారవమ్మ-అరడిసేయకమ్మ
వత్తులు వత్తకమ్మ ఒత్తిగిలి ఉంచవమ్మ

అని దైన్యముతో ప్రార్థించునట్లుగా ఉంటాయి. మరికొన్ని బిడ్డను అత్తవారింటికి పంపునపుడు చెప్పునూక్తులు.

అత్తమామల మాట అడిదాటరాదు
పొరుగింట్ల కెన్నడు పోరాదు సుమ్మీ
మరదలు బావలు పరిహాసింపగను
చిన్నబోరాదమ్మ చిన్నారి చిలుక
పరులతో పలుమారు భాషింపరాదు
అంధుడైన అతిరోగి తానైన
పేదవాడైనను జూదరియైన
ఈశ్వరుం డితడుగా ఇంతి సేవించు
పెనిమిటే యొక దైవమని చూడవమ్మ
మామ నపకీర్తిని మరి తేకు మమ్మ
పుట్టిలు గాదమ్మ బాలతులకవని
అత్తిల్లు నిత్యంబు అబలలకెపుడు-

పుట్టింటనుండి అత్తవారింటికి వెళ్ళటము స్త్రీ జీవితములో ముఖ్యఘట్టము కన్యక అత్తవారింటికి వెళ్లునప్పుడు ఆ కాలములో వయసు చాలా అల్పము ఆ చిన్న బాలిక మట్టు మర్యాదలతో అత్తవారింట - తనతోటి వారిని తన కంటె పెద్దవారిని మన్నించుచూ అత్త మామలను తలిదండ్రులనుకొని భక్తి గౌరవములతో సేవించుచూ సేవకులకు తలలోని నాలుకవలె మెలగుతూ ఉండవలసియుంటుంది వీరందరూ ఒక ఎత్తూ-పెనిమిటి ఒక్కడూ ఒక ఎత్తూ. అతడెటువంటి వాడైనా దేవునివలె భావించి-అతడినే నమ్ముకొని జీవించటమూ-అతడే అదుపు ఆజ్ఞలలో ఉండి కనుసన్నలలో మెలగటమూ-స్త్రీ ధర్మము కనుక ఆ సూక్తులను విమరకుండా బాల్యమునుండి ఉగ్గుపాలతో నూరిపోస్తూ ఉండేవారు ఇప్పుడు వృక్షశాస్త్రజ్ఞులు భిన్నజాతి కొమ్మను తీసుకొనివచ్చి మరియొక చెట్టుకు కలపటమూ-అది చిగిర్చి పుష్పించటమూ ఈ కాలములో మనము చూస్తున్నాము. క్రొత్తగా అతికబడిన కొమ్మ మంచి పుష్టికలదయి అతికింపబడిన క్రమము సక్రమమైనట్లయితే నే అది చిగిర్చి పుష్పించటము జరుగుతుంది అభావమే స్త్రీ జీవితములో వర్తిస్తుంది. ఆ బాలికకు ఎంత విద్యా-సంస్కారము-జ్ఞానమూ ఉంటే బాల్యములో పరాయి వారిని ఆత్మీయులుగా భావించి మెలగ గలదు. నిజముగా స్త్రీ జీవితము అవిధారా ప్రతిమవంటిదని ఈ పాటలు మనకు వేయినోళ్ళతో చాటుతాయి పెండ్లి సందర్భములో అలుకపాటలు-చెండ్ల పాటలు మొదలైనవి సందర్భోచితముగా ఉంటాయి

ఇదిగాక స్త్రీలు తీరిక సమయములలో పాడుకొంటూ ఉండేవి వీటి కంటె పెద్దపాటలు వాటిలో ధర్మరాజు జూదము ప్రసిద్ధమైన భారతకథ. రాజసూయయాగానంతరము దుర్యోధనునిచే ప్రేరితుడైన ధర్మరాజు మాయ జూదములో రాజ్యమును-తమ్ములనూ భార్యనూ పణముగాపెట్టి ఓడిపోతాడు అప్పుడు రారాజు ద్రౌపదిని సభలోనికి ఈడ్పి తెప్పించి ద్రౌపదీ వస్త్రాపహరణమును తలపెట్టినాడు ద్రౌపదికి శ్రీకృష్ణుని వస్త్రదానము లభిస్తుంది. ఈ సందడిలో అంధుడైన వృద్ధరాజు ద్రౌపదికి కోరిన వరములిచ్చి పంపుతాడు. ఈ కథలో ద్రౌపది కాలితో పాచికలను తోస్తూ పందెము వేసినదనీ తను రాజ్యమును తిరిగి గెలుచుకొన్నదనీ వివరించబడి ఉన్నది దీనిలో లక్ష్మీదేవికీ జ్యేష్ఠాదేవికీ జరిగిన వివాదము చాలా యింపుగా ఉంటుంది ప్రాచీన సాంప్రదాయములకు ఆచారములకు వ్యతిరేకించి నడచినటయితే దారిద్ర్యము సంక్రమిస్తుందనీ వివరించి యున్నది లక్ష్మీదేవి లోకోత్తర తేజో ధర్మనిరతుడైన ధర్మరాజునుగురించి జ్యేష్ఠాదేవితో చెప్పుతుంది.

అతిథి విడినయట్టి యాగడపలను
తా నెన్నడును గాని దాటనేరాజా
దివ్వె లేని గృహముదెస కూడనెందు
చూడుక్కల బరపుడు చూడనేరాజా
నిరాడ లేనింట నిలువనేరాజా
నే ధర్మనందను నెడబాయలేను
పతిపాతిము సతిపలుకనే రాజా
నే సద్మనందను నెడబాయలేను
జంటగా పెండ్లిండ్లు సల్పనేరాజా
నే ధర్మనందను నెడబాయలేను

అని దర్పిస్తుంది

లక్ష్మణదేవరనవ్వు - రావణవధానంతరము శ్రీరామచంద్రుడు అయోధ్యాపురము ప్రవేశించిన తరువాత జరిగిన విచిత్ర సంఘటనయిది ఒకనాడు శ్రీరామచంద్రుడు వెన్నెల బయలులో నిండు కొలువు దీర్చియుండగా ఆయన సమీపముననున్న లక్ష్మణుడు పక్కున నవ్వినాడు అతనినవ్వు ఆ సభలో పెద్ద కలవరమును రేపుతుంది సభాసదులందరు ఆత్మ పరీక్షలు చేసుకొని తమలోగల దోషములకై లక్ష్మణస్వామి నవ్వియుండవచ్చునని సిగ్గుపడి తలలు వాల్చుకుంటారు

తనలోన శశిమౌళి తలపోసినట్లు
జాలరివీధుల నీలి కివ్వకను
జడలెత్తి శిరమున ముడిచికొంటినని
తలచి లక్ష్మణమూర్తి తానవ్వెనను
కొలువులో శంకరుడు తలవంచు
కొనెను.

ఈ విధముగా సభ కలవరపడిపోతుండగా శ్రీరామచంద్రునికి తమ్ముని అహేతుకమైన నవ్వు కోపకారణమైనది. తమ్మునిమీద పట్టరానిఆగ్రహము కలిగినది. తలనరుకుటకు సిద్ధపడినాడు. అప్పుడు లక్ష్మణస్వామి-సీతారాములు అడవిలోయుండగా రాత్రివేళ క్రూర మృగ బాధలేకుండా వారి నిద్దరిని కాపాడుటకొరకు తాను నిద్రనువిసర్జించి సేవించినాడనీ—ఇపు డయోధ్యాపురము రాగానే తనకు కునుకువచ్చినదనీ అదే నవ్వునకారణమని తెలిపినాడు ఈ పాటలో శ్రీరామచంద్రునికి సోదరునిమీదగల వాత్సల్యమును లక్ష్మణుని భ్రాతృభక్తి వర్ణనాతీతములు.

ఊర్మిళాదేవి నిద్ర- శ్రీరామలక్ష్మణులు వైదేహితో అడవుల కేగినపుడు ఊర్మిళాదేవి గాఢసుషుప్తిలో వారు తిరిగి వచ్చేవరకు ఉంటుంది శ్రీరామ పట్టాభిషేకమైన తరువాత లక్ష్మణుని చిన్నబోయిన ముఖమును గమనించి వదినెగారు- మరదిని ఊర్మిళాంతఃపురములోనికి పంపుతుంది నిద్రమత్తులో ఉన్న ఊర్మిళ- లక్ష్మణస్వామిని పరపురుషునిగా భావించి- పరస్త్రీని గోరి చెడిపోయినవారి పేరులన్నీ ఏకరువుపెట్టి- మా అక్కమరిది అసాధ్యుడు- నీవురాగా చూచినట్లయితే నిలువునా చీల్చేస్తాడంటుంది లక్ష్మణుడు నవ్వుకొని, తాము అడవులలో అనేక కష్టములు పడివచ్చినామని, తానే లక్ష్మణస్వామినని అంటాడు. ఆమె ఆ నిద్రమత్తులో ధీరులవలె మీ రిద్దరన్నదమ్ములుండగా మా అక్క రాక్షసుల పాలుపడుటను ఎట్లా సంభవించిందీ అని ప్రశ్నించుతుంది. లక్ష్మణస్వామి జరిగినకథను చెపుతాడు ఆమెకది పగటికలగా తోస్తుంది కాని సీతమ్మ అగ్నిప్రవేశముమాట వినగానే దిగ్గునపడకమీద లేచి కూర్చుంటుంది ఈ కథ చాలా రమణీయముగా వర్ణింపబడినది

సత్యభామ సరసము- ఇది సత్యాకృష్ణుల శృంగారకేళీవిలాసము. శ్రీకృష్ణుడు మాటలతోనూ, వాగ్దానములతోనూ తనకు సత్యమీదగల ప్రేమను ఋజువుపరచుకొని, ఆమెకు నివేదించుకుంటాడు. కాని ఆమెనమ్మదు కడకు ఆమెపాదాలను మరొకసారి స్పృశించ తలపడుతాడు. ఆమెను నమ్మించటానికి వేయి ప్రమాణాలు పన్నుతాడు. అద్దమువలెనున్న ఆమె హృదయములో సవతుల ప్రతిబింబాలు ప్రతినిముషమూ కనపడుతుంటాయి ఆమెజీవితము నమ్మకములేని స్వామికి సుఖము లేదన్నట్లుగా ఉంటుంది ఆమె మనఃప్రవృత్తి తెలిసిన గోపాలుని చేష్టలన్నీ కొంటెచేష్టలు. వారిద్దరివాదనలతో శృంగార రసము చిప్పిలుతూ ఉంటుంది ఈ పాట

ధర్మాంగద చరిత్ర- ఈ కథఅభూత కల్పనలతో నిండివున్నదని పండితుల అభిప్రాయము సత్యాసత్యముల వివాద ఎట్లున్నా ఈ పాటమాత్రము చాలా కాలమునుంచీ ప్రచారములో ఉన్నది కార్తీకమాసములో నాగచతుర్థినాడు ఈ పాటను స్మరించని వారుండరు స్త్రీ జీవితములో దీక్ష ఎంతటి ఘనకార్యములనైనా చేయించ గలదను నమ్మకమును పుట్టించగల కథ యిది మానవులకు పాముపుట్టటమూ, తలిదండ్రుల దుఃఖమూ, మంత్రితెలోచన, ఆ మాయకురాలైన బాలికను దానికి వివాహము చేయటము, ఆ బాలిక పాముతో పుణ్యక్షేత్రములన్నీ తిరిగి-పతికి మానుషరూపము నిప్పించటమూ మొదలైన అద్భుత కరుణా రసముల నొలికించే గాథ యిది

కుశలవకుచ్ఛలచరిత్ర-రామునిపత్ని అయిన సీతమ్మ కరుణామయగాథయిది ఉత్తరరామాయణములోని సీతాపరిత్యాగ ఘట్టమూ-సీతమ్మ దుఃఖము శ్రీరాముని హృదయ వేదన-కుశలవులకు-తాతగారు చెప్పిన రామాయణ కథానాయకుడైన రామునిమీద కోపము - అశ్వమేధయాగము-కుశలవుల రామాయణ సంకీర్తనమూ-వర్ణనాతీతము. లంకాయాగము శ్రీరాముడు రావణునితో చేసిన యుద్ధమును వివరించిన పాట యిది.

ఉప్పుకోసము వచ్చి సుగ్రీవుడా
నేను కప్పురమును గోల్పోతిని.

అని లక్ష్మణుడు మూర్ఛపడినపుడు శ్రీరాముని విలాపము మొదలైన సంఘటనలతో నిండిఉంటుంది. గంగాగౌరి సంవాదము సవతుల వాదనలతో నిండిఉంటుంది గోవుపాట—తనను భ్రమింగవచ్చిన పులికి గోవు-తన బిడ్డలకు పాలిచ్చి తిరిగివస్తానని వాగ్దానము చేసి ఇంటికి వస్తుంది. ఆ దూడలకు యికముందు తల్లిలేక పోతుందిగదా అని దుఃఖించుతుంది. ఇరుగుపొరుగు ఆవులకు ఆ దూడలను అప్పగించుతుంది కళ్ళనీళ్ళతో-విడలేకుచున్న పాదములతో పులిని సమీపించి తనను ఆహారముగా దీసుకొమ్మంటుంది, గాని దాని సత్య సంధతకు వ్యాఘ్రము లోని క్రౌర్యము-పశుత్వము నశించి, మానవత్వమును దాటే దేవత్వము కలుగుతుంది ఈ పాట కరుణారస భూయిష్ఠమైనది.

కూనలమ్మ సంకీర్తనమనది సుమతీశతకమువంటి నీతి బోధాత్మకమైనది

అన్నమిచ్చినవాని- అతనినిచ్చినవాని
అపమానించిన వాని ఓ కూనలమ్మ
దుర్యోధనుడు భోగి-
ధర్మరాజొక యోగి-
అర్జునుండే యోగి ఓ కూనలమ్మ-
ఎంత చేసిన వాని కంత ఫలమే గాని
చింతసేయగ నేల ఓ కూనలమ్మ—

ఇవిగాక ఇంకనూ అనేక పాటలు- సత్యా ద్రౌపది సంవాదము - విరాటపర్వము-తులసీ మాహాత్మ్యము-కుచేలోపాఖ్యానము-సుభద్రరతుల అగ్నిప్రవేశము- చెంచీత పాట- మొదలైన స్త్రీల పాటలు అనేకముగా ప్రచారములో ఉన్నాయి

ఇవన్నీ సులభమైన - మనోహర శైలిలో-మధుర భావములతో-సముచితోపమానములతో-అనుకృతిమైనవిజ్ఞానముతో - మంగళకరమైన రాగములలో ఉన్నాయి ఇవి చాలా కాలము వాక్సాహిత్యముగా నిలచిపోయినందువలన తప్పుల కుప్పలైనవి వాటిని ఆ విధముగానే తప్పుల తడకలుగా అచ్చువేసి అణాకొక పుస్తకముచొప్పున చెట్లక్రిందకూడ అమ్మకము సాగించుచున్నారు ఆపదకర్తల దివ్యనామములను మనము తెలిసికొనలేము కాని పండితులైనవారు వాటిని సరిచేసి చక్కగా ముద్రించి ప్రచారమునకు తీసికొని రావలసిన బాధ్యత వహించినట్లయిన ఆ పాటలలోని విజ్ఞానము చక్కగా ప్రచారములోనికి రాగల దనటములో సందేహములేదు

[జనగామ హిందీ ప్రేమీమండలి వార్షికోత్సవసభలోని ప్రసంగం.]

చిన్ననాటి కలలు

(5-వ పేజీ తరువాయి)

ప్రయత్నించడు ఒంటరిగా యీ చీకట్లోనే వుణ్ణిస్తాడు'

అతను లోపలికిరాలేదు గోడమలుపు దిరుగుతున్నట్టు అడుగులసవ్వడి వినిపించింది

'అతను జాగ్రత్తగా ఊహించితే నన్ను కాసేపు యొక్కడే వుణ్ణిస్తాడు నన్ను ఏమీ ప్రశ్నించడు ఇద్దరం ఒకరితో ఒకరు ఏమీ మాట్లాడకుండా కొండకొమ్ముమీదికి ఎక్కి వెనుక్కు తిరిగి యీ యింటి వంక చూస్తాం. ఇదంతా అతను సరిగా ఊహించ గలిగితే నేను శాశ్వతంగా అతనికి దక్కిపోతాను ఏ స్త్రీ ఏ పురుషుణ్ణి ప్రేమించ నంతగా ప్రేమించుతాను.

తిరిగి వరండాలోకి వచ్చింది అతను ఏమీ మాటాడకుండా చెప్పులూను సంచులును జాగ్రత్త చేసుకున్నాడు యింటికి తాళం పెట్టింది. ఇద్దరూ మౌనంగా బయలుదేరి కొండకొమ్ము పైకి కొస్తున్నారు అతడికి ఉత్కంఠ కలుగుతోంది అతను ఏమీ మాట్లాడకూడదు—ఇప్పుడప్పుడే గాదు'

ఇద్దరూ కొండకొమ్మున నిల్చున్నారు ఇద్దరూ ఒక్కసారి వెనుక్కు తిరిగారు ఇద్దరూ ఒకసారి ఇంటివైపు పారజూచారు తలపైకెత్తి అతని వంక చూచింది అతను చిరునవ్వునవ్వాడు

మిలమిల మెరుస్తున్న కళ్ళలోకి చూస్తూ. 'మన యిల్లు!'

'మన దానికి'—

'అవును—ఈక్షణంనుంచీ మనదే- ఎవ్వరూ, ఇప్పుడు లోపలలేరు '

అతని అయోమయం మైపోయింది 'ఈసారి నేను సరిగా ఊహించ లేక పోతున్నాను' అని తెల్లపోయి చూశాడు

'నువ్వు ఊహించగలవని నేను అనుకోలేదు కూడా ప్రతి సంగతీ నీకు తెలిసిందేనా?—నీకు తెలియని సంగతులుకూడా ఒకటి రెండు ఉండాలి'

హఠాత్తుగా యిద్దరూ మళ్ళీ ఇంటి వంక చూశారు ఉల్లిపొర లాంటి మంచుతెర సరస్సుమీదినుంచి పైకిలేస్తోంది.

'చూడిప్పుడు—ఇల్లు ఏ రంగు లో వుంది'—

'ఎరుపు'—ఆలోచించకుండా అనేశాడు

గబగబా అతన్ని సమీపించింది తను వెర్రికళ్ళు చేసుకుని అతనివంక చూస్తూ.

ఇప్పుడు బాల్యదశ శాశ్వతంగా తొలగిపోయింది! (కాపీరైట్)

జీవితచిత్రం:

హైదరాబాద్ కొత్త ఆహారమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు

హైదరాబాదుకొత్తమంత్రివర్గంలో సరిక్రొత్తగా అధికార పదవిలోకి వచ్చినవారు డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు సంస్థానాన్ని పట్టి పీడిస్తున్న రైతు సమస్యను క్షుణ్ణంగా అవగాహన చేసుకొన్న వీరికి ఆహార, వ్యవసాయశాఖలు అప్పగించడంచాలా సమంజసంగా వుంది

చెన్నారెడ్డిగారు 32 ఏండ్ల యువకుడు 1934-లో ప్రవేశపరీక్షలో ఉత్తీర్ణుడై 41-లో వైద్యపట్టం పొందారు. ధారూరు తాలూకా సిరిపురం వాస్తవ్యులైన రెడ్డిగారు, విద్యార్థి దశలోనే ప్రజా సేవాభిలాషులై కార్యరంగంలో ప్రవేశించారు.

పదిపన్నెండేళ్ళ ప్రాయంలోనే ఆంధ్ర యువజన సమితి స్థాపకులలో ఒకరై, తదధ్యక్షులుగా, కార్యదర్శిగా చాలా కాలం పనిచేశారు ఆంధ్రమహాసభలకు వలంటీర్లను సమకూరుస్తూ వుండేవారు 1935 లో అంటే 16 వ యేట ఖద్దరు ప్రచారం విశేషంగాచేసి, సంస్థానం మొత్తంమీద ఆ పని చేసినవారిలో ప్రథమ బహుమతిపొందారు అప్పటినుంచే రాజకీయ మహాసభలకు హాజరుకావటం ప్రారంభించారు. 1940 లో ఆంధ్ర విద్యార్థి మహాసభను స్థాపించారు రెండు సంవత్సరాల పాటు దానిని దిగ్విజయంగా నిర్వహించి, అఖిల సంస్థాన విద్యార్థి మహాసభలో విలీన మొనరించారు

వైద్యపట్టం పుచ్చుకొన్న తర్వాత ఒక ఏడాది ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో ఉద్యోగంచేశారు తర్వాత రాజీనామాయిచ్చి, స్వంత ప్రాక్టీసు పెట్టారు క్రొత్తావకులతో వృత్తిసాగించి నెలకు రూ 2000/-లు సంపాయించేస్థితికి చేరగలిగారు.

కొండా వెంకటరంగారెడ్డిగారు ఆంధ్రమహాసభ అధ్యక్షులైనప్పుడు చెన్నారెడ్డిగారు కార్యదర్శి పదవికి ఎన్నికైనారు అత్రాఫ్‌బల్దాజిల్లా సంఘానికికూడా కార్యదర్శి అయారు.

పిదప సంస్థాన కాంగ్రెస్ నిషేధానికి గురి అయినప్పుడు దానిస్థానే మరొక కేంద్రసంఘము ఏర్పాటుచేయవలసిన అవసరం కలిగింది ఇందునిమిత్తం ఏర్పడిన ఉపసంఘ సభ్యులలో చెన్నారెడ్డిగారొకరు 1946లో సంస్థాన కాంగ్రెస్‌పైనిషేధం తొలగిన తర్వాత రెడ్డిగారు స్థాయిసంఘ సభ్యులైనారు. హైదరాబాదు పట్టణ కాంగ్రెస్ సంఘానికి కార్యదర్శి కూడా అయారు. స్వామిజీ తన మొదటి కార్యవర్గాన్ని రద్దుచేసి, తిరిగి యేర్పరచేటప్పుడు అందులో చేరవలసిందని ఆహ్వానించగా, రెడ్డిగారు నిరాకరించారు సంస్థాన కాంగ్రెస్ ప్రథమ సమావేశసందర్భంలో రెడ్డిగారు ఆహ్వానసంఘ కార్యదర్శి, 1947 సెప్టెంబరులో ప్రభుత్వాజ్ఞను నిరసిస్తూ పెద్ద విద్యార్థి సమావేశం ఏర్పాటుచేశారు అప్పుడాయనను అరెస్టుచేసి 3మాసాలు డిటెయిను చేశారు రాజకీయ సంప్రతింపుల సందర్భంలో స్వామిజీ ప్రభృతులతోపాటు వీరు కూడా విడుదల అయారు ఆతర్వాత సంస్థాన కాంగ్రెసు ఉద్యమం నడప నిశ్చయించినప్పుడు రెడ్డిగారు విజయవాడచేరి, అక్కడినుంచి 'హైదరాబాదు' అనే వారపత్రిక ప్రారంభించారు రజాకార్ల దౌర్జన్యాలకు గురియై, కాందిశీకులై వచ్చేవారికి అక్కడ సహాయకేంద్రాలు ఏర్పాటుచేసి సేవచేశారు పోలీసుచర్య అనంతరం కాంగ్రెసు రెండు వర్గాలుగా చీలినప్పుడు పోటీకాంగ్రెసుకు రెడ్డిగారు సహాయ కార్యదర్శి అయారు, ఢిల్లీలోజరిగిన రాజీ సంప్రతింపులలో పాల్గొన్నారు తరువాత సంస్థాన కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు

రైతుల నందరినీ ఒక సమాఖ్యక్రిందికి తెచ్చి, వారి సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడడమే చెన్నారెడ్డిగారి ఆశయం

ఆ ఆశయసిద్ధికి వీరికి మంత్రిపదవి తగు అవకాశాలివ్వగలదనీ, వాటిని సద్వినియోగం చేసుకొని మనోరథమీడేర్చుకొంటారనీ ఆశిస్తాము.

కృషికార్ లోక్ పార్టీ వేసగి రాజకీయ పాఠశాల

విజయవాడ, ఏప్రిల్ 10: కృషికార్‌లోక్‌పార్టీ ఆంధ్రశాఖ తలపెట్టిన వేసగి రాజకీయపాఠశాల వల్లపల్లిలో 19 నుంచీ ప్రారంభమవుతుందని కార్యదర్శి ఎన్ వి సుబ్బయ్యగారు ప్రచురిస్తున్నారు

దక్షిణభారత హిందీప్రచారసభ

దక్షిణభారత హిందీ ప్రచారసభ 17 వ పట్టప్రదానోత్సవం యీ నెల 26 వ తేదీ జరుగుతుంది. గవర్నరు శ్రీ శ్రీప్రకాశగారు యీ సందర్భంలో ఉపన్యసించుటకు దయతో అంగీకరించియున్నారు.

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు
ఏప్రిల్ 13 వ తేదీ మొదలు
ఏప్రిలు 19 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి-గురువులు (మేషం). కుజుడు (తుల) బుధ-శుక్రులు (మీనం) శని (కన్య). రాహువు (కుంభం) చంద్రుడు (వృశ్చిక, ధనుర్మకర కుంభాల్లో)

రాశ్యంతర గ్రహాయోగములు

17 శుక్ర-బుధ, రవి-గురు (యుతి) 18 శుక్ర-శని (సమసప్తకం) 19 రవి-రాహు (త్రికోణాదకం). బుధ ఋజు వర్తనం

మార్కెట్టు మార్పులు

18-19 ల్లో ముఖ్య వ్యాపారాలలో క్లిష్టపరిస్థితులు కలుగుతవి. అన్ని విధాలా గమనించి యుండడం అవసరం. వెండిబంగారాలూ-వేరుశెనగలూ-అవిశెల్లో తేజీ మందలు ఎక్కువ నూలూ - వస్త్రాలూ-పత్తిమార్కెట్లు మందంగా యుంటవి-వాటిలో ఇనుములూ-రంగులూ పెరుగుతవి

మీలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వపాదం)

ఈ వారంలో శుక్ర - శనులు మాత్రమే మీకు అనుకూలురు వ్యవహారాల్లో పేచీలూ - కలహాలూ - అస్వస్థతా, అతి ఖర్చులూ - లాభంలేని ప్రయత్నాలూ-ఎక్కువగా యుంటవి, విందు విహారాలకూ-మిత్రులకు సహాయపడడానికి తగినంత డబ్బు చేతికివస్తుంది. కుటుంబ వ్యవహారాలు వెనుకపడుతవి. స్పెక్యులేషన్లో అవకాశాలు దొరకుతవి. కాని తగిన ఫలితం పొందదగినకాలం యింకారాలేదు ముఖ్య పరిష్కారాలూ, ప్రయాణం-వారాంతంలో జరపడం మంచిది.

వృషభం (కృత్తిక 2,3,4 పాదాలు రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో శుక్ర-కుజ, బుధులు మీకు అనుకూలురు - ముఖ్య రాజకీయ గ్రహం కొన్ని విధములైన ఖర్చులకు వీలు కలిగించినా -ఉద్యోగ నౌకరీల్లో అనుకూల మార్పులనూ - పేరు ప్రతిష్ఠలనూ-కుటుంబ సౌఖ్యాన్నీ - మంచి వరుంబడినీ - కలిగించ కలిగే యున్నవి వస్తువులూ-వాహనాలూ కొనడానికీ-స్థల మార్పులకూ అవకాశాలుంటవి ఆరోగ్యం తిన్నగా యుంచెదు మనస్సు సదా ఆలోచనలతో నిండే యుంటుంది ప్రయాణంవల్ల శ్రమ-విచారం కలుగుతుంది పరిష్కారాలకూ -ఇతరలను కలవడానికి 13-14-19 అనుకూలం.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో ముఖ్యగ్రహబలం(శని కుజులు తప్ప) కార్యసిద్ధినీ, పలుకుబడి కలవారి పరిచయాన్నీ కుటుంబంలో సౌఖ్యాన్నీ ఉద్యోగనౌకరీల్లో అనుకూల మార్పులనూ కలిగించును సంఘవ్యవహారాలలో అనుకూలత అగపడదు పరిచయులు అల్పంగా చూడవచ్చు. దూరపుబంధువులు ఆపదలో యున్నట్లు వింటారు ఇంట్లో చిన్న వస్తువులు చోరీ పోవడం కలుగుతుంది ఆరోగ్యం గతవారంలో కన్నా మేలుగా యుంటుంది. విద్యార్థులకు మంచికాలం

కర్కాటకం(పునర్వసు4, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో ముఖ్యగ్రహబలంలో శుక్రశనులు మాత్రమే ఎక్కువ అనుకూలురు వాతావరణం మార్పులవల్ల ఉష్ణాతిశయంవల్లా తాపకలుగుతుంది శ్రమను కలిగించే ప్రయాణం కలుగును పుణ్య, శుభకార్యాలు నిర్విఘ్నంగా సాగుతవి ఆర్థిక వ్యవహారాలవల్ల ఆప్తులతో బంధువులతో దూరం కావలసివస్తుంది 15, 16, 17 ల్లో స్పెక్యులేషన్ వ్యాపారాలూ లాభించకలవు వారాంతంలో మిత్రులవల్ల మేలు కలుగుతుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో కుజ, గురు, బుధ, శుక్రులు అనుకూలురు సంఘవ్యవహారాలలో పట్టుదల మీకు విజయాన్ని సాధించకలదు ఆర్థికాభివృద్ధి కలుగుతుంది కాని శ్రమపడుతూయున్న ఆప్తులను మీరు మరుస్తారు తాత్కాలిక పరిచయులతృప్తికై ఎక్కువ ఖర్చులు చేస్తారు ఆరోగ్యం గత వారంలోకన్నా తృప్తికరంగా యుంటుంది పరిష్కారాలకూ ప్రయాణానికీ 17, 18, 19 అనుకూలం.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో చెప్పతోదగిన అనుకూలగ్రహం ఒక్కటీ మీకులేదు.అయినా-పాపసకార్యాల్లో దేనిలోనూ ప్రవేశించకుండా యున్నదానితో తృప్తిపడియుంటే మీకు కలుగబోయే లోపం ఏమీ యుండదు ఇరుగు పొరుగు ఆకర్షణలకు గురికావద్దు - పెట్టుబడులూ ప్రయాణం - పరిష్కారాలూ ఆపుకొనండి ఆరోగ్యం అసంతృప్తికరంగా యుంటుంది ఆప్తులకూ మీవల్ల విసుగు కలుగుతుంది చేతికివచ్చిన డబ్బును పదిలంగా దాచుకొనండి - పెట్టుబడులు ఆపండి

తుల (చిత్త 3,4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో గ్రహబలం మిశ్రమ ఫలితంతో కూడియుంటుంది. బుధగురువులు ముఖ్యంగా అనుకూలురు దూరప్రయాణావశ్యకత కలుగుతుంది సభా ప్రవేశం-సంఘంలో గౌరవం - మిత్రులతో ఇష్టాగోష్ఠి-శుభాబలంవల్ల కలుగుతుంది. ఉష్ణాతిశయంవల్ల శరీరతాపం - భార్యావిస్థితలవల్ల అసంతృప్తీ-అనవసర ధనవ్యయం కలిగేసూచన ఉన్నవి. వరుంబడికి మించినఖర్చులు కలుగుతవి. ముఖ్యపరిష్కారాలకూ ప్రయాణానికీ 15-16 అనుకూలం.

వృశ్చికం (విశాఖ, 4 వ పాదం అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారంలో శుక్ర శనులూ రవీ కొంత అనుకూలురు. శ్రమమీద ప్రయత్నసాధనా కుటుంబ సౌఖ్యం కలుగుతవి ఉష్ణాతిశయంవల్ల శరీరతాపం కలుగుతుంది, పలుమారు బంధువులూ, మిత్రులూ రావడంవల్ల ఖర్చులు పెరుగుతవి ఉద్యోగ నౌకరీల్లో విశ్రాంతి తక్కువ. మిత్రులవల్ల చిక్కులు కలుగవి డబ్బు చేతికి వస్తుంది కానీ నిలువదు 13, 14 మిత్ర సమాగం 15 శ్రమా 18 ప్రయాణ భంగం

ధనుస్సు (మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈ వారంలో బుధ, శుక్ర, గురు, కుజాలుమీకు అనుకూలురు ఆరోగ్యం గతవారంలో కన్నా మేలుగా యుంటుంది. ఆర్థికాభివృద్ధి కూడా పెరుగుతుంది శుభ పుణ్య కార్యాల్లో నిర్ణయాలు జరుగుతవి డబ్బు చేతికివచ్చింది. జరిమానా వత్తిడికూడా కలిగే సూచన ఉన్నది స్పెక్యులేషన్ పేకాటలూ లాభకరం చిన్నప్రయాణం మిత్రులనూ బంధువులనూ కలవడం జరుగుతుంది. ప్రయాణానికి పరిష్కారాలకూ 15, 16 అనుకూలం

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2, పాదాలు)

ఈ వారంలో శుక్ర కుజాలు మాత్రమే మీకు కొంత అనుకూలురు. మీ ఆరోగ్యం సామాన్యంగా యుంటుంది. బంధువులను గురించిన వాదం కలుగుతుంది ఆర్థికంగా లోటు కలుగదు. గృహచిక్కులు ఇతరులకు జవాబు చెప్పకొనవివ్వవు 13, 14 ప్రయాణానికీ, పరిష్కారాలకూ, పెట్టుబడులకూ 17, 18 శుభ పుణ్య కార్య నిర్ణయాలకూ అనుకూలం మిత్రులూ సంఘం సంతోషం కలిగించకలరు.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో రవి-శుక్రులు తాత్కాలికంగా అనుకూలురుగా అగపడినా వారికి క్రూరవీక్షణం వల్ల వృత్తివుద్యోగాలలో ముందుకు పోనివ్వరు ప్రయత్నాలలో అవాంతరం ఎక్కువ. లాభంలేని త్రిప్పట కలుగుతుంది. బంధువులూ మిత్రులూ మీకు దూరంగా తొలగిపోవడం గమనించకలరు. కుటుంబంలో అభిప్రాయభేదాలు ఎక్కువగా యుంటవి మీరు అవస్థపడుతూయున్నా కనికరించేవారు కూడా యుండరు 14, 15 ప్రయాణానికి 15, 16 పరిష్కారాలకూ కొంతమేలు.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో గురు-శుక్రులు అనుకూలురుగా యున్నా యితర గ్రహవశాన వారిశుభాన్నివ్వనివ్వవు. ఆరోగ్యం గత వారంలోలాగే యుంటుంది శ్రమతోకూడిన ప్రయాణాలు కలుగుతవి అభివృద్ధి-క్షయాలు ఆర్థికంగా సమానంగా యుంటవి చరస్థిరాస్తి మార్పులూ పరిష్కారాలూ ఆపడం మంచిది వ్యాపారాలు కొంచెం సుముఖంగా యుంటవి. 15, 16 ప్రయాణానికీ 17, 18 పరిష్కారాలకూమంచిది. 13 ఆరోగ్యభంగం. 19 అశాభంగం.

మా "కవితా [illegible]సభ"

మహానంద మ[illegible] [illegible]టాకను కావాలె, మచ్చుచూచుకో[illegible], 20 గు; ఏండ్ల ప్రోగ్రాం; మొద[illegible] కౌన్సింగ్, మామూలు40%(సంగనామున[illegible] రామచంద్రరావు, బాడీపేట, [illegible])

కావలెను

శేషారెడ్డి హైస్కూల్ బేతంచెర్ల కర్నూలుజిల్లా ఒక లెక్కలు, ఒక హిస్టరీ ఎల్ టీలు, [illegible] గ్రేడు పి టి [illegible]. ఒక [illegible] మాష్టరు ఒక[illegible], ఒక తెలుగు పండితుడు, ఒ[illegible]డ్ వర్కు [illegible] టీచరు, డి యి, యింటి అద్దె అలవెన్సులు గవర్నమెంటువారి [illegible]. 1-6 52 లోగా కరస్పాండెంటువారికి దరఖాస్తులు పంపవలెను

ఇ కె వెంకటేశన్, బి ఏ.

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్, విజయవాడ.

సీజను డిపాజిట్లు

హెడ్డాఫీసులోను బ్యాంకు బ్రాంచీలలోను, సీజను డిపాజిట్లు యీనెల నుండి తొమ్మిది నెలలవరకు రూ 100/-లు అంతకుపైన అంగీకరించబడును. సంవత్సరమునకు నూటికి రూ 4—8—0లు చొప్పున వడ్డీ యివ్వబడును.

మ. సూర్యనారాయణ,
మేనేజింగ్ డైరెక్టరు

బోదజ్వర నివారణకు
మీకు అత్యంత ఆప్తమిత్రము
ఆర్సెనో-హైఫాయిడ్



కలకత్తా-క్లినికల్ రిసెర్చి
6, వారింగు రోడ్డు, కలకత్తా-13. | 10, శాదర్ వీధి. కలకత్తా-16
బ్రాంచి:- సితాబల్డి, నాగపూర్.